నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

ఆదివారం | 28 జనవరి 2024 | www.navatelangana.com

సర్పంచ్ కుమారుడి వివాహంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని కళ్యాణ మండపంలో తూముకుంట సర్పంచ్ రాజు కుమారుడి వివాహం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్యరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, పీఏసీఎస్ ఛైర్మెన్ మచ్చేందర్, సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, యువ నాయకులు మిథున్ రాజ్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, శ్రీకాంత్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

పే బ్యాక్ సొసైటీకి కృషి చేద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ సొసైటీకి కృషి చేయాలని హెూప్ న్యూరో కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి అన్నారు. హెూప్ హాస్పిటల్‌లో కేవీపీఎస్ మహనీయుల 2024నూతన సంవత్సర క్యాలెండర్‌ను డాక్టర్ కృష్ణమూర్తి, హెూప్ డైరెక్టర్ శంకర్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్‌లతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సంఘసంస్కర్తలు పూలే వంటి ఎందరో మహనీయులు తమ జీవితాంతం సమాజం కోసమే అంకితం చేశారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ సొసైటీకి తమ వంతు కృషి చేస్తున్నా మన్నారు.సంగారెడ్డిలో హెూప్ హాస్పిటల్ ఏర్పాటు చేసి న్యూరో కార్డియా వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొ చ్చామన్నారు. మహనీయుల చిత్రపటాలు, ఆశయాలతో కూడిన క్యాలెండర్ తీసుకువచ్చిన కేవీపీఎస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది శ్రీనివాస్, భరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో స్వల్ప భూకంపం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి, న్యాల్‌కల్ తదితర గ్రామాల్లో శనివారం స్వల్ప భూకంపం వచ్చింది. ఒక్కసారిగా భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. అయితే ఈ భూకంపంతో ఎలాంటి నష్టం, ప్రమాదం జరగలేదు.

విగ్రహ ప్రతిష్టాపన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని లక్ష్మీపతి గూడెంలో ఫిబ్రవరి 22న నిర్వహిం చనున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ కరపత్రికను పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కమిటీ సభ్యులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మెన్ ప్రభాకర్, సర్పంచ్ లావణ్య జీవన్, వావిలాల ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లు నేలమట్టం



నవతెలంగాణ-ఝరాసంగం

నిమ్జ్ భూ బాధితులు వేసుకున్న రేకుల షెడ్లు, గుడిసెలను పోలీసు పహారా నడుమ అధికారులు కూల్చి వేశారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మిస్తున్న రేకుల షెడ్లు, ఇండ్లను శనివారం తెల్లవారుజామున నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, స్థానిక తహసీల్దార్ సంజీవరావు, డిప్యూటీ తాహసీల్దార్ యాసిన్, ఆర్ఐ రామారావు ఆధ్వర్యంలో నేలమట్టం చేశారు. అంతేకాకుండా బౌద్ధ ఆలయ జెండా కట్టాలను, ఈస్టర్ గుట్ట ఫెన్సింగ్ లను సైతం నాలుగు జెసీపీల సహాయంతో కూల్చి వేశారు.

ఇది కచ్చితంగా కక్ష సాధింపు చర్య : ఎమ్మెల్యే మాణిక్‌రావు

నిమ్జ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇండ్లు, బౌద్ధ మందిరం కంచెను జెండాలను, ఈస్టర్ గుట్ట కంచేకు సంబంధించిన వాటిని కూల్చడం దురదృష్టకరం.ఒకవేళ కూల్చివేయాలనుకుంటే ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని చెప్పాల్సింది. అలాంటిది పోయి మూడు గంటల రాత్రికి వచ్చి కూల్చడం ఏమిటి? ప్రజలను భయభ్రాంతులను సష్టించడం ఏమిటి? ప్రభుత్వం యొక్క చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. దీని తీవ్రంగా ఖండిస్తున్నాం.

టీపీటీఎఫ్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన డీఈఓ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని.. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ.. 1944 నుండి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విద్యా వ్యాప్తికి, విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సమాజ మార్పుకు ఉద్యమాలు చేస్తున్నదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, పేద వర్గాల మహిళాభివృద్ధి కోసం, విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేసిందని అన్నారు. రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు జిల్లాలోని ఉపాధ్యా యులు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, విద్యాభిమానులు, విద్యావేత్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్, మత్రి ప్రశాంతి, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విజయ పాల కేంద్రంలో ఛైర్మెన్ అవినీతి

పాలకవర్గానికి తెలవకుండా రూ.4లక్షలు స్వాహా..

రైతులు నిలదీయడంతో వెలుగులోకి అసలు విషయం

రెండు నెలల్లో చెల్లిస్తానని బాండ్ పేపర్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ విజయ పాల కేంద్రంలో ఛైర్మెన్ కాజా ఇదాయతుల్లా నాలుగు లక్షల రూపాయలు తన సొంతానికి వాడుకొని అవినీతికి పాల్పడ్డాడు. దాంతో విజయ డైరీ పాలకవర్గం, అధికారులు, సర్పంచ్ జీడి కంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్యల ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో శనివారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 2016 నుండి ఇప్పటివరకు పాల కేంద్రంలో జరిగిన లావాదేవీలను విచారణ జరిపారు. ప్రతినెల రైతులకు పంచాల్సిన బిల్లులు పోనూ.. సంఘానికి వచ్చిన నాలుగు లక్షల రూపాయలను విజయ పాల కేంద్రం ఛైర్మెన్ కాజా ఇదాయతుల్లా తన సొంత వాడుకున్నట్లు. లెక్కలలో తేలింది. ఈ మేరకు ఛైర్మెన్ కూడా ఆ విషయాన్ని ఒప్పుకున్నారు. రెండు నెలల్లో రూ.4 లక్షలను చెల్లిస్తానని బాండ్ పేపర్ రాసి సంఘానికి అందజేశారు. కాగా ప్రస్తుతం ఉన్న పాలకవర్గాన్ని వెంటనే మార్చాలని కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ఇర్రి రాజిరెడ్డి,ఉపసర్పంచ్ బెడద కుమారస్వామి, మాజీ సర్పంచులు రామడుగు బాలరాజు, జీడి కంటి సురేష్, నాయకులు దాసరి పద్మా రెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు రక్తహీన పరీక్షలు



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండల పరిధిలోని బుదేరా హైస్కూల్‌లో 29 మంది విద్యార్థులకు, జూనియర్ కాలేజ్ బుధేరాలో 78 మంది విద్యార్థులకు శనివారం రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య రాణి మాట్లాడుతూ.. విద్యార్థులను పరీక్షించి.. మందులను ఇంజక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. రక్తహీనత లేని సమాజం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమానికి ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా బీరయ్య యాదవ్‌కి అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

2001 నుంచి దాదాపు 24 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలాగే తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం ఉమ్మడి మెదక్ జిల్లాలో క్రియాశీలకంగా ఉద్యమం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్‌కి బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని బీసీ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు, చివరకు జైలు కూడా వెళ్లిన వ్యక్తి బీరయ్య యాదవ్ అని అన్నారు. జిల్లాలో బిసి నేతగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని, నిత్యం ప్రజలతో ఉన్న బీరయ్య యాదవ్ కు అవకాశం కల్పిస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తగొల్ల మల్లేష్ యాదవ్, బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు అఖిల్, రఘువర్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లికార్జున్‌పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి రాములు అనే రైతు శనివారం తన పొలంలోనే ఎద్దులను మేపుతున్నాడు. అయితే ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎద్దు తగలడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. ఆ ఎద్దు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోతున్నాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

అక్రమ మైనింగ్‌లపై కొరడా

- సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి
- పలు క్వారీల తనిఖీలు
- నియమ నిబంధనలు పాటించని మైనింగ్‌లపై చర్యలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

అనుమతుల్లేని మైనింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, పటాన్‌చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డిలు అన్నారు. కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని లక్డారం గ్రామంలో గల అక్రమ మైనింగ్‌లపై శనివారం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. సంతోష్ సాండ్ మైనింగ్, కెఎస్ఆర్ మైనింగ్‌ల్లో సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దాడుల్లో అనేక విషయాలు వెలడయ్యాయన్నారు. అక్రమ మైనింగ్ నియంత్రణ పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందం సమావేశమైందన్నారు. సర్వే నెంబర్ 738లో సంతోష్ సాండ్ మైనింగ్‌పై అధికారులు చేసిన తనిఖీల్లో ఎన్నో అక్రమాలు బయట పడ్డాయన్నారు. 4.23 హెక్టార్లలో నడవాల్సిన మైనింగ్ 15 ఎకరాల వరకు జరిగి.. ఎలాంటి రక్షణ చర్యలు పాటించకుండా అక్రమంగా మైనింగ్ నడుపుతున్నదన్నారు. నిబంధనలు పాటించకుండా మైనింగ్ నడుపుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ ప్రాంతంలో బ్లాస్టింగ్ చేయడానికి అన్ని పరికరాలతో రెడీగా ఉన్న వాళ్లు.. తమ యంత్రాంగాన్ని చూసి వైర్లు, ఇతర పరికరాలను తగలబెట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనింగ్‌లకు ఎలాంటి అనుమతులు ఉన్నాయి, ఎన్ని హెక్టార్లకు అనుమతులు, అదేవిధంగా మైనింగ్ చేసే ప్రాంతంలో మైనర్ కార్మికులు ఉన్నారా అనే తదితర విషయాలపై దృష్టి పెట్టామన్నారు. అక్రమ మైనింగ్‌ల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. అక్రమ మైని ంగ్‌లపై పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించిన అనంతరం పది రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఇరిగేషన్ శాఖ జిల్లా ఈఈ మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ భాస్కర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్, కల్హేర్, నిజాంపేట్ మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా అందజేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు బూర్గుల పోచయ్య, బోజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కల్హేర్ ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య, కల్హేర్ తహసీల్దార్ బాల శంకర్, సర్పంచ్ వీజీ లక్ష్మీనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు,

విద్యార్థులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-జోగిపేట

గతేడాది పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు.. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుమతులు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. రాబోవు పరీక్షల్లో 10 జీపీఏ తెచ్చుకోవాలని, అలా తెచ్చుకున్న వారికి మంచి ప్రోత్సాహకం అందిస్తానని హామీనిచ్చారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్లుగా నిలిచిన శ్రవంతి, అశ్విత, స్వప్న, వెంకటేశంలు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ యాదా గౌడ్, మాజీ ఎంపిటిసి బాలయ్య, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నాగరాజు, ఉపాధ్యాయులు సిద్దేశ్వర్, భాస్కర్, భాను ప్రకాష్, శశికళ, షాదుల్లా, యాదయ్య పాల్గొన్నారు.

మానక్సియా పరిశ్రమలో మిషనరీ తరలింపు

- గుట్టుచప్పుడుకాకుండా తరలిస్తున్న యాజమాన్యం
- తమకు న్యాయం చేయకుండా ఎలా తరలిస్తారని కార్మికుల ఆందోళన
- ఏసీఎల్, డీసీఎల్‌లో కేసు నడుస్తుండగానే మిషనరీ ఎలా తీసుకెళ్తారని నిలదీత
- కార్మికులకు న్యాయం చేయాలి : సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని మానక్సియా పరిశ్రమ యాజమాన్యం గుట్టుచప్పుడుకాకుండా మిషనరీని తరలిస్తున్నారని తెల్సుకుని కార్మికులు శనివారం పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు ఎలాంటి న్యాయం చేయకుండానే మిషనరీని ఎలా తరలిస్తున్నారని నిలదీశారు. ఈ సందర్భంగా పరిశ్రమ కార్మిక జనరల్ సెక్రెటరీ సహదేవదాస్ మాట్లాడుతూ.. 2018లో ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా మానక్సియా పరిశ్రమ లాక్ అవుట్ చేసిందన్నారు. ముప్పై ఏండ్లకు పైగా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా పరిశ్రమ మూసివేసిందన్నారు. దాంతో తమకు న్యాయం కావాలని ఏసీఎల్, డీసీఎల్‌లో కేసు వేశామన్నారు. నాటి నుంచి నేటికీ ఇంకా కేసు నడుస్తూనే ఉన్నదన్నారు. అయితే కంపెనీ యాజమాన్యం మాత్రం గుట్టుచప్పుడు కాకుండా మిషనరీని తరలిస్తున్నదని.. రాత్రికి రాత్రే చాలా వరకు మిషనరీని తరలించిందన్నారు. ఈ విషయం తెలియడంతో శనివారం ఆందోళనకు దిగినట్టు చెప్పారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో లతీఫ్, యాదయ్య, రాజయ్య రామచందర్, కళ్యాణ్ సర్కార్, భూపాల్ అల్దార్, కరుణాకర్, హేమంతు, శ్రీకాంత్ సాహూ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు న్యాయం చేయాలి



మానక్సియ పరిశ్రమ కార్మిక హక్కులను తుంగలో తొక్కిందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన బొల్లారంలో మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను మానక్సియ పరిశ్రమ ఏమాత్రం గౌరవించడం లేదన్నారు. ఐదేండ్ల క్రితం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా చట్టానికి విరుద్ధంగా పరిశ్రమ లాకౌట్ చేసిందన్నారు. కార్మికులకు ఎటువంటి న్యాయం కూడా చేయలేదన్నారు. ఓవైపు న్యాయం కోసం కార్మికులు కొట్లాడుతుంటే.. గుట్టుచప్పుడు కాకుండా యంత్రాలను తరలించడం దారుణమన్నారు. ఓ పక్క కోర్టులో కేసు నడుస్తున్నది.. కార్మికులకు సెటిల్మెంటే కాలేదన్నారు. ఇలాంటి సమయంలో మిషనరీ తరలించడం సరికాదన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న కార్మికులకు సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఆ కార్మికుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తాం. ఇప్పటికైనా యజమాన్యం కార్మికులకు న్యాయం చేయాలని.. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో ఘనంగా ముగిసిన 34 మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్
- విజేతగా ఎస్సార్ గ్రూపు జట్టు



నవతెలంగాణ-పటాన్‌చెరు

బాల్యం నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవడం మూలంగా మానసిక ధైర్యం, శారీరక ధృఢత్వం లభిస్తుందని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న 34వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని.. విజేతలకు నగదు బహుమతి ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి క్రీడా మైదానం రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా నిలిచిందన్నారు. ఎంతోమంది క్రీడా కారులు ఇదే మైదానంలో శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. పటాన్‌చెరు క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. క్రీడలపై ఆసక్తి, ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా మినీ స్టేడియాలు నిర్మిస్తూ ప్రతీ ఒక్కరిలో క్రీడలపై ఆసక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్ఆర్ గ్రూప్ వర్సెస్ టీఎస్‌బీఏ అకాడమీ జట్ల మధ్య జరిగిన ఫైనల్ హెూరాహెూరీ మ్యాచ్‌లో ఎస్సార్ గ్రూప్ 120 పరుగులతో ఘన విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ఎస్సార్ గ్రూప్ అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ మగ్దుం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రకాష్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

మున్సిపల్ భవనానికి స్థలం కేటాయించిన మంత్రికి కౌన్సిల్ కృతజ్ఞతలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ భవన నిర్మాణానికి పాత తహసీల్దార్ క్వార్టర్ స్థలాన్ని అప్పగించేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా కృషి చేయడంతో మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. అందోల్-జోగిపేట పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం ఛైర్మెన్ మల్లయ్య అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 17 అంశాలు ప్రవేశపెట్టగా.. మొత్తం అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. ఇందుకు గాను రూ.11 లక్షల అంచనా వ్యయం ఆమోదం అయినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, రంగా సురేష్, కోరబోయిన నాగరాజు, చందర్, హరి కృష్ణ గౌడ్, భాగ్యలక్ష్మి, భారతి, సుమిత్ర, రేఖ ప్రవీణ్, సుల్తానా, కోఆప్షన్ సభ్యులుశ్రీకాంత్, ఫైజల్, ఏఈ విఠోబా, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక మోడీనీ గద్దె దించుదాం

- కార్మిక హక్కుల్ని కాపాడుకుందాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకుల పిలుపు



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మిక వ్యతిరేక మోడీనీ గద్దె దించుదాం.. కార్మిక హక్కుల్ని కాపాడుకుందాం అని కార్మిక సంఘాల నాయకుల పిలుపునిచ్చాయి. సంగారెడ్డిలోని ఐఎన్టీయూసీ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, కార్యదర్శి జి.సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి సుందర్ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర నాయకులు వెంకటరాజ్యం, మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక మోడీకి గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన పదేండ్ల కాలంలో పూర్తిగా కార్మికుల హక్కుల మీద దాడి చేస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను గురించి చట్టాలను రద్దు చేసి.. నాలుగు లేబర్ కోడులను తెస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రతి కార్మికుడు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబురావు, శ్రీధర్, ఏఐటియుసి నాయకులు శంకర్, కార్మికులు కొండల్ రెడ్డి, లక్ష్మణ్, వెంకట్రెడ్డి, నాగరాజ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వివక్ష అసమానతలు లేని సమాజం నిర్మిద్దాం

- నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
- కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

వివక్ష లేని సమాజం కోసం మహనీయులు అంబేద్కర్ పూలే ఎంతో కృషి చేశారని.. వారి స్ఫూర్తితో అటువంటి సమాజాన్ని నిర్మిద్దామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మహనీయుల 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్నా.. సమాజంలో ఇంకా వివక్ష అసమానతలు కొనసాగుతున్నాయన్నారు. వివక్ష, అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్, పూలే లాంటి ఎందరో మహనీయులు కృషి చేశారన్నారు. చదువుతూనే అసమానతలు పోతాయన్నారు. మహనీయల లక్ష్యాలు ఆశయాలను ప్రతిబింబించే విధంగా వారి చిత్ర పటాలు, నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. సమాజంలో నెలకొన్న అంటరానితనం వివక్షకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడుతుందన్నారు. కుల నిర్మూలన జరగాలంటే కులాలు మతాల కతీతంగా అందరూ కృషి చేయాలని అన్నారు. క్యాలెండర్ తీసుకురావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకులు యస్.చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా నాయకులు అరుణ్, మోసప్ప, సమత సైనిక్ దళ్ డివిజన్ అధ్యక్షులు రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు అనంత్ స్వరూప్ శేట్కార్, దారం శంకర్, వివేకనంద, ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరెడ్డి, యూత్ లీడర్ వినోద్ పాటిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలో శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. ప్రభుత్వం ప్రజా సమస్య లన్నింటినీ పరిష్కరిస్తుం దన్నారు. కాంగ్రెస్ పాలనలో పార్టీలకు అతీతంగా ప్రజలకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. మూడేండ్లుగా ఆడపడుచులకు రావాల్సిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నిలిపివేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ న్యాయం జరిగేలా కార్యక్రమా లను చేపడుతున్నదన్నారు.కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పార్టీ మండలాధ్యక్షులు శంకర్ గౌడ్, రమేష్ ఎంపీపీ తనయుడు, లింగారెడ్డి ఎంపీటీసీ, రఘుత్తం రెడ్డి మాజీ సర్ప ంచ్, రాధా కిషన్ జలశంకర్, శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శ రాజుసెట్, కిష్టన్న, చరణ్, వెంకటేశం, సుదర్శన్, శివకుమార్,తోఫీక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ







నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రంలో ఎంపీడీవో హరినందన్‌రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సంధ్యారాణి, సాయి గార్డెన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయి కుమార్‌లు నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలికి తీయడంలో నవ తెలంగాణ ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటుందన్నారు. ఎన్నో సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం, కార్మిక ఆశయ సాధన కోసం అహర్నిషలు పనిచేస్తున్నదని మెచ్చుకున్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం | 28 జనవరి 2024 | www.navatelangana.com

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-జోగిపేట



విద్యార్థులు న్యాయ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని జోగిపేట మున్సిఫ్ కోర్టు జడ్జి ధనలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని డాకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. రైట్ టు ఎడ్యుకేషన్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, పోక్సో యాక్ట్ వంటి చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకొని ఉన్నత శిఖరాలను అందు కోవాలన్నారు. విద్యార్థులెవరూ ఎలాంటి గొడవలకు వెళ్లొద్దని.. ఒకవేళ గొడవల్లో పడి కేసులు నమోదు అయితే ఎలాంటి గవర్నమెంట్ జాబులకు అర్హులు కాకుండా పోతారన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మానయ్య,ఎస్సై మొగులయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మంజులత, జ్యోతి పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలు

నవతెలంగాణ-జహీరాబాద్



పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పెద్దదొడ్డి పాండురంగారెడ్డి ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ, మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించి సంబంధిత ఎఫ్ఐఆర్ కాపీలు, పోస్టుమార్టం రిపోర్టులను బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ విభాగానికి పంపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ నుంచి మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి నామిని శేకమ్మకు ఇన్సూరెన్స్ చెక్కును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ ఉమాకంత్ పాటిల్, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మెన్‌లుమచ్చెందర్, గౌస్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుమోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,సర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి కోసం భూసేకరణ

నవతెలంగాణ-నారాయణఖేరూరల్



జాతీయ రహదారికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఆర్డీఓ వెంకటేష్ తెలిపారు. ఎన్‌హెచ్-161 బి నిజాంపేట్-బీదర్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మనూరు, బాధల్‌గాంవ్ గ్రామాల్లో భూసేకరణ కోసం ఆర్డీఓ ఆధ్వర్యంలో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభ్యంతరాలు, నష్టపరిహారం తదితర అంశాలపై చర్చించినట్టు చెప్పారు. రైతుల అనుమానాలను నివృత్తి చేశామన్నారు. ఈ కార్యక్ర మంలో డీఈఆర్అండ్‌బీ రామకృష్ణ, మనూర్ తహసీల్దార్ అబ్దుల్ మొఖ్ని, గ్రామ స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు, రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు డ్రిల్ బ్యాండ్ వితరణ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సర్పంచ్ దోమడుగు శంకర్, ప్రధానోపాధ్యాయులు రాజారామ్ సమక్షంలో మండల కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మెన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ డ్రిల్ బ్యాండ్‌ను అందజేశారు ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ సేవలను అందిస్తామన్నారు. అలాగే వచ్చే పదో తరగతి పరీక్షల్లో నల్లవల్లి గ్రామంలో ఉత్తమ ప్రతిభ కనబరిచే ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి తమవంతుగా రూ.5000 ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పుల రవి, జనార్దన్ రెడ్డి, గిరిధర్, చంద్రకళ, శోభారాణి, రామరాజు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ప్రభాకర్, రాజేశం, సత్యనారాయణ, ఫౌండేషన్ సభ్యులు నవీన్ సాగర్, దేవర్ల కృష్ణ, రాజు పంతులు, బాబు యాదవ్, ఉదయ్ సాగర్, గ్రామ యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఏఐడీఈఎఫ్ గెలుపు పట్ల సీఐటీయూ హర్షం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా ఎద్దు మైలారంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఈనెల 23న జరిగిన యూనియన్ వెరిఫికేషన్ ఎన్నికల్లో ఏఐడిఈఎఫ్ (సిఐటియు-ఏఐటీయూసీ-హెచ్ఎంఎస్‌లతో కూడిన రెడ్ ఫ్లాగ్ యూనియన్) మెజార్టీ యూనియన్‌గా గుర్తింపు పొందడం పట్ల సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బీరం మల్లేష్, సాయిలు శనివారం ఒక ప్రకటనలో.. ఈ ఎన్నికల్లో ఏఐడీఈఎఫ్ కు 574 ఓట్లు రాగా బీఎంఎస్‌కు 392, ఐఎన్‌టీయూసీకి 380, రియల్ వర్కర్స్ యూనియన్ కు 112 ఓట్లు వచ్చాయని తెలిపారు. నిరంతరం కార్మిక వర్గం కోసం హక్కుల కోసం, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న ఏఐడీ ఈ ఎఫ్ కార్మికులు ఆదరించడం పట్ల సీఐటీయూ ఓడిఎఫ్ కార్మిక వర్గానికి జేజేలు పలుకుతున్నదన్నారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలని ప్రైవేటీకరించాలని చూస్తున్న కేంద్ర బీజేపీ విధానాలకు ఈ తీర్పు చెంపపెట్టులాంటిన్నారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ రక్షణ కోసం పోరాడుతున్న ఆర్మీకి అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేసే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలని ప్రైవేటీకరించాలనే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజ్

నవతెలంగాణ-మునిపల్లి



బుదేరా సమీపంలోని జాతీయ రహదారికి సమీపంలో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలి సుమారు గంటకు పైగా నీరు వృథాగా పోవడంతో రహదారిపై నీరు భారీగా చేరింది. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. సుమారుగా 100 మీటర్ల పైకి ఎగిసిపడుతున్న ఆ దృశ్యాన్ని చూస్తూ ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. అనంతరం భగీరథ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

రేజింతల్ పాఠశాలలో 'నో బ్యాగ్ డే'



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం 'నో బ్యాగ్ డే'ను నిర్వహించారు. విద్యార్థులు స్పాన్ అటెండెన్స్, పెన్ మోటార్ స్కిల్స్, పెయింటింగ్, ఆటల పోటీలు చేశారు. చదువుతోపాటు మంచి విద్యాబోధన నేర్చుకోవాలని ఈ ప్రోగ్రాంలో పాఠశాల హెచ్ఎం సఫియ సుల్తానా సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మూడోరోజు షాద్‌నగర్ నుంచి తిరుమలకు పాదయాత్ర

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాలిటీకి చెందిన 11 మంది బృందం కాటారం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం బొల్లారం నుంచి పాదయాత్రగా బయలుదేరిన విషయం విధితమే. అయితే మూడోరోజైన శనివారం షాద్‌నగర్ నుంచి తిరుమలకు పాదయాత్ర కొనసాగినట్టు కాటారం చంద్రశేఖర్ తెలిపారు.

ఉత్కంఠ భరితంగా కేపీపీఎల్ ఫైనల్



నవతెలంగాణ-కోహీర్

మండలంలోని పిచారేగడి గ్రామంలో గల సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో కేపీపీఎల్-4 సీజన్ ఫైనల్ పోటీ ఉత్కంఠ భరితంగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఫ్రెండ్స్ సదాశివపేట 9 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేయగా, 85 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పిచారేగడి సిసి 10 ఓవర్లలో 83 పరుగులు చేసింది. దాంతో 1 పరుగు తేడాతో సదాశివపేట సిసి విజయం సాధించి కేపీపీఎల్-4 సీజన్ విజేతగా అవతరించింది. ఫైనల్ మ్యాచులో టాస్ ముఖ్య అతిథి మహబూబ్ అలీ టాస్ వేసి ఫైనల్ పోటీలను ప్రారంభించారు. విజేత జట్టు సదాశివపేట జట్టుకు ముఖ్య అతిథి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఖిజర్ యఫై చేతుల మీదుగా రూ.33,333 నగదుతో పాటు కప్ ను ప్రదానం చేశారు. విజేత జట్టుకు ప్రత్యేకంగా రూ.5 వెయ్యిల నగదు, ఫైనల్ పరజిత జట్టుకు 3 వెయ్యిల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందించారు. అహేమద్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సర్పంచ్ రవికిరణ్ చేతుల మీదుగా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల ఫోరమ్ అధ్యక్షుడు రవికిరణ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ రాహుల్, ప్రముఖ వ్యాఖ్యాత, జర్నలిస్ట్ అబ్దుల్లా సిద్దిఖీ, విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ, అబుద్ యఫై, అజ్మత్, పాషా, శెట్టి వెంకట్ ముదిరాజ్, దాయా, మున్న, రాజినెల్లి పద్మారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులతో అభివృద్ధి

నవతెలంగాణ-జిన్నారం

సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్టు జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సోలక్‌పల్లి శ్రీకాంత్‌రెడ్డి, వడ్డే కృష్ణ బృందం తెలిపారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని అండూర్ మంగపేట, ఊట్ల, రాళ్లకత్వ గ్రామాల్లో సీఎం రేవంత్ రెడ్డి నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయ్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

- అంగవైకల్యం శరీరానికి గానీ.. మనస్సుకు కాదు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే వారు అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు 2023-24, మరియు లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. అంగవైకల్యం అన్నది శరీరానికి గాని మనసుకు కాదని, దృఢ సంకల్పంతో ఆశయాన్ని నిర్ణయించుకుని ఆ దిశగా అడుగులు వేస్తే కచ్చితంగా అనుకున్నది సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా తన ఐఏఎస్ బ్యాచ్ అధికారి అజయ్ ఆరోరా విజయాన్ని సభికులకు చెప్పారు. ఆయన పూర్తి అంధుడైనప్పటికీ పట్టుదల ఆత్మ విశ్వాసంతో విజయాన్ని సాధించారని, రాజస్థాన్ క్యాడర్లో ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఆయన లాంటి వారు అందరికీ స్ఫూర్తి ప్రదాతలన్నారు. దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, జీవితంలో మంచిగా స్థిరపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జె.హనుమంతరావు మాట్లాడుతూ.. దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యాన్ని గురించి ఆలోచించకుండా తమలో ఉన్న నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగపరంగా దివ్యాంగులు పొందాల్సిన హక్కులకు అంతరాయం కలిగితే, తమ సమస్యలు నెరవేరకపోయి నట్లయితే న్యాయ సేవా సదన్‌లో ఒక చిన్న దరఖాస్తు ఇస్తే చాలన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. తమను న్యాయ సలహా కోసం సంప్రదించవచ్చునీ తెలిపారు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సామాజిక సేవలందించిన దివ్యాంగులను కలెక్టర్, డి.ఎస్.ఎల్.ఎ సెక్రటరీ మేమెంటో, ప్రశంసా పత్రాలను బహూకరించారు. దివ్యాంగులకు సేవ లందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బ్యాటరీ వీల్ చైర్స్(2), ఫోర్ జి స్మార్ట్ ఫోన్స్(3), రిట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వెహికల్స్(8) అర్హులైన దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీడబ్ల్యుఓ సంధ్యారాణి, డీఆర్డీఓ శ్రీనివాసరావు, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రీ దేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఈవో వెంకటేశ్వర్లు, మెప్మా పీడీ గీత, ఏపీడి సూర్యరావు, సిడిపిఓ రేణుక, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు కూనవేణుగోపాల్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు జుబేదా, మన్నె పోచయ్య, బొక్క ఇస్మాయిల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



కోదండరాంను సన్మానించిన టీజేఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రొఫెసర్ కోదండరాంను గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా తెలంగాణ ప్రభుత్వం నియమించినందున.. టీజేఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి శనివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి.. జైల్‌కు వెళ్లిన కోదండరాంను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం, ఉద్యమకారుల కోసం, నిరుద్యోగుల కోసం, మంచి ప్రజాపాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లావణ్య, లక్ష్మి, సుకన్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆధునికతను జోడిస్తే వ్యవసాయ రంగంలో అద్భుతాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికతను జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దన్నుగా నిలవాలని కోరారు. పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటల నిలవ కోసం ఆధునిక గోదాములు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షులు బిక్షపతి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి





నవతెలంగాణ-కంగ్టి,నారాయణఖేడ్‌రూరల్

అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కంగ్టి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో, మనూర్ మండలంలో లబ్దిదారులకు శనివారం కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో లాగా తప్పులు జరగకుండ అధి కారులు సమన్వయంతో పనిచేసి అర్హులను గుర్తించి న్యా యం జరిగేలా చూడాలన్నారు. రాజకీయం చేయకుండా పార్టీలకు అతీతంగా అందరికి అందేలా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గతంలో లాగా గ్రామంలో ఒక నాయకుడి ఇంట్లో కూర్చుని సంక్షేమ పథకాలు తమ ఇష్టం వచ్చిన వారికీ ఎన్నిక చేసి ఇచ్చినట్టు కాకుండా.. ప్రభుత్వ పథకాలు మంజూరైన గ్రామంలో చాటింపు చేయించాలి, లేదా పేపర్ ప్రకటన వేయించాలన్నారు. సంక్షేమ పథకాల పేరుతో డబ్బులు అడిగితే అధికారులకు ఫిర్యాదు చేయా లని.. లేదా నేరుగా తనకు ఫోన్ చేయాలన్నారు. లబ్దిదారులకు అన్యాయం జరిగేతే అహించేది లేదన్నారు. అనంతరం వివిధ గ్రామాల లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమాల్లో కంగ్టిలో మాజీ ఎంపీపీ పండరినాథ్ రావు, నాగన్న, వినోద్ పాటిల్, మహిపతి, తహసీల్దార్ విష్ణుసాగర్, డిప్యూటీ తహసీల్దార్ జుబేర్, రాజారాంతాండా సర్పంచ్ పల్లవి ప్రశాంత్, షాదుల్, మనూర్‌లో మండలాధ్యక్షురాలు జయశ్రీ మోహన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు సుభాష్ పటేల్, బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ సిద్ధారెడ్డి, సర్పంచ్ లు,పాల్గొన్నా ఎంపీటీసీలు ఆర్డిఓ వెంక టేష్, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కర్దనూర్‌లో రూ.1.14కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



గత దశాబ్ది కాలంలో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలపడంతోపాటు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కర్దనూర్ గ్రామంలో శుక్రవారం కోటి 14 లక్షల 60 వేల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం మంజూరైన పనులకు సంబంధించి రూ.475 కోట్ల నిధులను సత్వరమే మంజూరు చేయాలన్నారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న ప్రస్తుత తరుణంలో పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఎంపీటీసీ నాగజ్యోతి లక్ష్మణ్, పంచాయతీరాజ్ డీఈ సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులు పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేసిన రెవెన్యూ అధికారులపై ఆ శాఖ ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు డిమాండ్ చేశారు. ధరణిలో రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతుసంఘం కార్యాలయంలో శనివారం మండల రైతులతో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ధరణి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించడంలో గత పాలకులు, రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వెబ్సైట్లో ఉన్న మంచిని పరిగణంలోకి తీసుకొని.. వెంటనే రైతుల భూ సమస్యలను పరిష్కరించే విధంగా అధికారలు అడుగులు వేయనున్నట్టు చెప్పారు. రైతాంగం ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి.. రాష్ట్ర రైతు రక్షణ సమితి పేరుతో కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ధరణి ద్వారా ఇబ్బందులు పడుతున్న రైతుల వివరాలను ప్రతీ మండలం నుంచి సేకరించి.. ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించడం హర్షించదగిందని విషయమన్నారు. గుమ్మడిదల మండల రైతులు తమ భూ సమస్యల గురించి చెప్పారని.. వెంటనే వాటిని పరిష్కరించే విధంగా రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమైక్య మాజీ అధ్యక్షులు మంద బలరాం రెడ్డి, మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, రైతు సంగం అధ్యక్షుడు పి మోహన్ రెడ్డి, జిల్లా రైతు సమైక్య ఉపాధ్యక్షులు మద్దుల బాల్‌రెడ్డి, రైతులు ధర్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి,వీరారెడ్డి, మైపాల్‌రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జంబూ శక్తి రాజస్థాన్ దాబాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సోదాలు



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని సూరారం గ్రామ శివారులో గల జంబూ శక్తి రాజస్థాన్ దాబాలో శనివారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. హెరాయిన్ తయారీలో ఉపయోగించే ఓ ముడిపదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. రఘురామ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం రావడంతో జంబూ శక్తి రాజస్థాన్ దాబాలో సోదాలు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో హెరాయిన్ తయారీలో ఉపయోగించే 'పాపీ స్ట్రా పౌడర్' అనే పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. 355 గ్రాములు ఉన్న ఈ పౌడర్ విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందన్నారు. రాజస్థాన్‌కు చెందిన అశోక్ కుమార్, రాకేష్ అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. ఈ ముడి పదార్థాన్ని రాజస్థాన్ నుంచి తీసుకువచ్చి దాబాకు వచ్చే వ్యక్తులకు అమ్ముతున్నట్టు ఒప్పుకున్నారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు హెచ్ఏ మోహన్ కుమార్, ఎస్ రమేష్ రెడ్డి, రజిత, ఎస్సైలు విశ్వనాథ్, అనిల్, హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీమ్, గోపాల్,రామారావు, మల్కయ్య, అనిల్, సతీష్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగన్ని కాపాడుకుందాం.. విద్యా, వైద్యం, ఉపాధి, కోసం పోరాడుదామని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ పిలుపు నిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని డిపార్ట్మెంట్ ఆటచుడ్ హాస్టల్(డీఏఎచ్)లో '74 ఏండ్ల గణతంత్రం-రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులో ఉందన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో 2 ఏండ్ల 11 నెలల 18 రోజుల పాటు సుదీర్ఘంగా అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారన్నారు. డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ఆరోగ్యం సహకరించకున్నా, ఇతరుల సహకారం లేకున్నా దేశానికి అనుగుణంగా రాజ్యాంగం రాశారన్నారు. మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుశాస్త్రం తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ను కాలరాస్తున్నారని.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత పౌరులందరిదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల విద్యా, వైద్యం కార్పొరేట్ మయం అవుతున్నాయన్నారు. ప్రయివేటీకరణ వల్ల రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయన్నారు. దళితులు, గిరిజనులు, బలహీ నవర్గాలు, మహిళలకు తీవ్రనష్టం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసుకోవాలని.. బీజేపీ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఉరిగా మారే చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట



డ్రైవర్లందరికీ ఉరి తాడుగా మారనున్న హిట్అండ్ రన్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేటలోని స్థానిక శివాలయం దగ్గర డ్రైవర్స్ జనరల్ బాడీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి-16న జరిగే సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ విధానాలను తెచ్చి బడా పెట్టుబడుదారులకు లాభాలను చేకూర్చుతున్నదన్నారు. ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నదన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి మతం పేరుతో రాజకీయం చేస్తున్నదన్నారు. అంతేకాకుండా ఒకవేళ యాక్సిడెంట్ అయితే డ్రైవర్ స్పాట్ నుంచి పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి, బాధితులకి వైద్యం చేయిస్తే రెండు నుంచి ఐదేండ్లు వరకు జైలు శిక్ష.. ఒకవేళ డ్రైవర్ పారిపోతే పదేండ్ల జైలు శిక్ష, రూ.7లక్షల నుంచి పది లక్షలకు వరకు జరిమానా విధించేలా హిట్అండ్ రన్ చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా డ్రైవర్లనే నేరస్తులుగా చిత్రీకరించడం సరికాదన్నారు. రోడ్లు, ట్రాఫిక్ సిస్టం సరిగా లేకపోవడం వల్లే 90 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అనేకమంది నిపుణులు చెప్తున్నారన్నారు. వాటిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా కేంద్రం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16వ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ కాలేజ్ బస్సు డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి నర్సింలు, బస్సు డ్రైవర్స్ యూనియన్ నాయకులు జగన్మోహన్ చారి, శ్రీనివాస్, రాజు, రవి మహేం దర్, పాపయ్య,శేఖర్,అశోక్,రాజన్న,భాస్కర్,కుమార్ పాల్గొన్నారు.

సర్వేశ్వరపురిలో రాజశ్యామల యజ్ఞం


నవతెలంగాణ-జోగిపేట



అందోల్ నియోజకవర్గం పరిధిలోని వట్‌పల్లి మండల దుద్యాల శ్రీగిరి శేషాద్రినాథ్ సర్వేశ్వరపురి ఆశ్రమంలో శనివారం రాజశ్యామల యజ్ఞం నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు సపాన్‌దేవ్, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు టప్ప కుమార్‌లు కుటుంబ సమేతంగా హాజరై... శ్రీహరి సర్వేశ్వర హంటిక శివ యోగి సమక్షంలో యజ్ఞ హోమ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పురోహితులు విజయ్ కుమార్ స్వామి, గంగాధర్ స్వామి యజ్ఞం చేసి పూర్ణాహుతి నిర్వహించారు. అంతకుముందు శ్రీరామ జన్మభూమి అయోధ్య నగరానికి శ్రీ బాలరామ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో సర్వేశ్వర స్వామి పాల్గొని ఆశ్రమానికి తిరుగి వచ్చారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఘన స్వాగతం పలికి రథంపై ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠకు నియోజకవర్గం నుంచి తమలో ఒకరికి అనుమతి రావడం ఈ ప్రాంత భక్తుల అదృష్టమని సర్వేశ్వర స్వామి అన్నారు. అయోధ్య ప్రసాదాన్నీ భక్తులంధరికు పంచి పెట్టారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముఖ్యఅతిథులకు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

కర్నాటకలోని బలభీమా సేన దేవస్థానానికి పాదయాత్ర

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకురాలు స్రవంతి నరసింహరెడ్డి గత మూడ్రోజులుగా తన కుటుంబ సభ్యులతో కలిసి పాదయాత్ర నిర్వహించి కర్నాటకలోని బలభీమా సేన దేవస్థానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బొల్లారంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు.ఈ పాదయాత్ర లో హనీమి రెడ్డి,విజయలక్ష్మి,నరసింహ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌డబ్ల్యూఆర్ బలోపేతంకు టీఎస్‌డబ్ల్యూఆర్‌టీఈ కృషి

- టీఎస్‌డబ్ల్యూఆర్‌టి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె దయాకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బలోపేతంకు టీఎస్‌డబ్ల్యూ ఆర్‌టీఈ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె దయాకర్ అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల పరిధి అల్వాల-పెద్ద చెప్యాల కూడలిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో 2024 కు సంబంధించిన క్యాలెండర్‌ను ఉపాధ్యాయ, అధ్యాపక బృందం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన అందించడానికి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పించాలన్నారు. గురుకులాల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు చాంప్ల, కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటరమణ, కృష్ణమూర్తి, గణేష్, సునీత, ప్రవళిక, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

వివక్షకు కేరాఫ్ కేటీఆర్



నవతెలంగాణ-బెజ్జంకి

శాసనసభ అభ్యర్థులుగా ఎన్నికైన బడుగులపై విషం చిమ్మేలా కేటీఆర్ వాఖ్యలు చేయడం అయన బడుగు బలహీన వర్గాలపై చూపిస్తున్న వివక్షకు కేరాఫ్‌గా నిలుస్తున్నాయని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శానకొండ శ్రావణ్ శనివారం అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక ఇంకా అధికార భ్రమల్లోనే కేటీఆర్ వాఖ్యలు చేస్తున్నారన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వాఖ్యలను శానకొండ శ్రావణ్ ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమనే విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని శ్రావణ్ సూచించారు.

జ్యుడీషియల్ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడిగా శ్యామ్ కుమార్



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా జ్యుడీషియల్ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడిగా బస్వరాజ్ శ్యామ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా శ్రావన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మొహ్మద్ శాబుద్దిన్, సహాయ కార్యదర్శిగా మొహ్మద్ సమియుద్దిన్, కోశాధికారిగా రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్స్‌గా షేక్ ఫసి అహ్మద్, అల్లుడు జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా ఉద్యోగులందరికీ అధ్యక్ష, కార్యదర్శులు ధన్యవాదాలు తెలిపారు.

సబ్ జైల్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ సబ్ జైల్‌ను సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ శనివారం తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాలను తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ముద్దాయిలకు వివిధ అంశాల పైన అనగా లీగల్ ఏడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్ ప్రీ భార్గెనింగ్ చట్టాలపైన అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో రజీ మున్నిసాబేగం, కరుణాకర్, సిద్దాగౌడ్, సిద్దిరాములు, జైలొసిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

బాధితులకు అండగా ఉంటామని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం కొలుగూరు గ్రామంలో హత్యకు గురైన శ్యామల కుటుంబ సభ్యులను ఆయన శనివారం గ్రామంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుండ గులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుక పోతామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మల్లారెడ్డి, సురేష్, చంద్రారెడ్డి, సత్యం, వెంకటేశం ఉన్నారు.

కుటుంబ కలహాలతో ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ



నవతెలంగాణ-మిరు దొడ్డి

కుటుంబ కలహాలతో ఇంటి నుంచి మహిళ వెళ్లిపోయిన ఘటన మిరుదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నల్ల దివ్య శనివారం ఉదయం 11 గంటలకు ఇంటివద్దె ఉందని, మధ్యాహ్నం ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయిందని దివ్య భర్త రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయంత్రం వరకు చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకోవడంతో పాటు బంధువుల వద్ద దివ్య కోసం విచారించినా ఫలితం లేకపోవడంతో రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, ఎవరికైనా మహిళ కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ఎస్ఐ నరేష్ కోరారు.

వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలి



నవతెలంగాణ-చేగుంట

వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని వికలాంగులు ఎగ్గడి శేఖర్, ఎన్‌పీఆర్‌డీ నాయకులు గౌతమ్‌లు కోరారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సుమారు ఐదుగురు వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ ఉన్న వారికి పింఛన్ రావడంలేదని, అలాగే వికలాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అంత్యోదయ కార్డులు, గృహలక్ష్మి పేరిట ఇల్లు ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఎల్లం, శివయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నాయకులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు బిసి వెల్ఫేర్ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంటా నర్సారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల రాజు గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం శ్రమిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన, వర్గాల కోసమే పనిచేస్తుందని ప్రజల్లో నమ్మకం ఉందన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు ముందుకు వెళ్లాలన్నారు. వారి మాటలకు స్పందించిన మంత్రి రాష్ట్రంలో ఏ ఒక్క పేదవారికి ఇబ్బంది లేకుండా ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ప్రజాపాలనలో ప్రజలే రాజులని వారి సమస్య నేరుగా సీఎంకు విన్నవించుకోవచ్చన్నారు. గడీల పాలనకు చరమగీతం పాడి ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనునిత్యం ప్రజల కోసమే పనిచేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అందరికి ఆదేశాలు జారీ చేశారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు.

ఎన్‌వైకేఎస్ జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా నాగరాజు



నవతెలంగాణ-సిద్ధిపేట

నెహ్రూ యువకేంద్ర సంఘటన్ జిల్లా అడ్వైజరి బోర్డ్ మెంబెర్‌గా సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం ఓబులపూర్ గ్రామానికి చెందిన ముచ్చర్ల నాగరాజును మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్, స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం సిద్దిపేటలో నాగరాజు మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి ఒక సామాన్య వ్యక్తి కి కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ బాధ్యత అప్ప చెప్పడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో పనిచేసిన అనుభవం తనకు ఉందన్నారు. ప్రస్తుతం బీజేపీ సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా వింగ్‌కి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న తనకు ఈ పదవి రావడం గొప్ప విషయమన్నారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ తరుపున యువతను క్రీడలతోపాటు వివిధ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కృతజ్ఞత సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలోని కొండమల్లయ్య గార్డెన్‌లో సిద్దిపేట నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కృతజ్ఞత సభకు నంగునూరు మండలం నుంచి తరలి వెళ్లారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరైన సభకు మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు తరలివెళ్లారు.

పది ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-నర్సాపూర్

రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించి వారి ఫలితాలను క్షుణంగా పరిశీలించి విద్యార్థుల స్థాయిని గుర్తించే పూర్తి బాధ్యత ఆయా పాఠశాలల ఉపాధ్యాయులదేనన్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వారి పనితీరును పరిశీలించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధా కిషన్, ఎంఈఓ బుచ్చా నాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడిగా దొంత నరేందర్

- రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక
- నూతన కార్యవర్గం ఏర్పాటు

నవతెలంగాణ-మెదక్

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల (టీఎన్జీవో) మెదక్ జిల్లా అధ్యక్షుడిగా మెదక్ పట్టణానికి చెందిన దొంత నరేందర్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం టీఎన్జీవో భవన్‌లో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా తోట కుమార్ నీల వ్యవహరించగా, జిల్లా పరిధిలోని ఏడు యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, డిపార్మెంట్ల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. జిల్లా కార్యదర్శిగా రాజ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఇక్బాల్ పాషా, కోశాధికారిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా మనోహర్, ఫణీరాజ్, ఫజలొద్దిన్, అర్షద్, రఘునాథ్ రావు, మహిళా ఉపాధ్యక్షులుగా లీలా, జెయింట్ సెక్రటరీ శంకర్, చిరంజీవ చార్యులు, శివాజీ, కిరణ్ కుమార్, రాధ, కార్యాలయ కార్యదర్శి సలీం, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గోపాల్, ఆర్గనైజేషన్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, ఈసీ మెంబర్లు మరియ, శ్రీదేవి తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. సమస్యలు ఉంటే సంఘం దృష్టికి తీసుకురావాలని సత్వర పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏడుపాయల వనదుర్గ, చేగుంట, తూప్రాన్, అల్లాదుర్గం యూనిట్లలో టీఎన్జీవోల భవనాల ఏర్పాటుకు మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్, శాసనసభ్యుల సహకారంతో పూర్తి చేస్తామన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో చేరవేస్తూ టీఎన్జీవో సంఘ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లాలోని అన్ని యూనిట్ల, డిపార్మెంట్ ఫోరంల అధ్యక్ష కార్యదర్శులు శేషాచారి, సూర్య శ్రీనివాస్, అశోక్ రెడ్డి, అనుముల ప్రభాకర్, శంకర్ గౌడ్, ప్రశాంత్, జంగం నగేష్, శ్రీనివాస్, సంతోష్, సలావుద్దీన్, మంజుల నవనీత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



గ్రామానికి సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టం

- గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరవలేనిది
- గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్
- పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-నర్సాపూర్

సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం తాను అదృష్టంగా భావిస్తున్నానని పెద్ద చింతకుంట గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చివరి పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల, యువకుల ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గానికి, సిబ్బందికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ మార్టిన్ లూథర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు లు హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో పాలకవర్గం సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. ప్రత్యేకంగా గ్రామంలో పల్లె ప్రకృతి వనం, సీసీ రోడ్లు, మురికి కాలువలు, కరెంట్ స్తంబాలు, మంచి నీటి సౌకర్యాల వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. తన ఐదు సంవత్సరాల సర్పంచ్ పాలనలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. గ్రామాభివృద్ధిలో గ్రామ ప్రజల సహకారం మరవలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కడారి నాగరాజు, వార్డు సభ్యులు వాణి వెంకటేష్, మల్లాగౌడ్, ప్రసాద్, దుర్గేష్, నిలా శంకర్, అంజమ్మ పెద్దులు, కో ఆప్షన్ సభ్యులు శోభ విష్ణు, ఆశ వర్కర్ సంధ్య, కవిత, కార్యదర్శి సుల్తానా బేగం, మిని అంగన్వాడీ నీలా, పంచాయితీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అనుమతులు లేకుండా భూగర్భ వనరులు తరలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-వెల్దుర్తి

భూగర్భ వనరులైన ఇసుక, మట్టి దుబ్బ అనుమతులు లేకుండా అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి తహసీల్దార్ తులసిరాం, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞాన జ్యోతి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మలు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమంగా భూగర్భవనరులై ఇసుక, మట్టి దుబ్బ అనుమతులు లేకుండా ఆయా గ్రామాల నుంచి తరలిస్తే తమ దృష్టికి తీసుకువచ్చి కేసులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. వెల్దుర్తి, మాసాయిపేట్, మండలాల్లో కిలోమీటర్ల పొడవున హల్దీ వాగు పారడంతో పాటు వందల సంఖ్యలో వాగులు వంకలు ఉన్నాయన్నారు. మైనింగ్ అనుమతులు లేకుండా హల్దీ వాగు నుంచి కానీ హల్దీ వాగు పరిసర ప్రాంతాల్లో నుంచి ఇసుక దుబ్బ మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ఒకటి రెండు సార్లు పట్టుబడితే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. చెరువులో కుంటలు వ్యవసాయ పొలాల నుంచి మట్టి దుబ్బ తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మండలాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆయా గ్రామాల్లో జరిగే భూగర్భ వనరుల అక్రమాలపై పంచాయతీ కార్యదర్శి దృష్టి పెట్టాలని సూచించారు. తవ్వకాలు జరిపినా, తరలించినా వెంటనే వాహనాలను పట్టుకుని తహసీల్దార్లకు, పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.



మంత్రిని సన్మానించిన గౌడ సంఘం సభ్యులు

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామపంచాయతి కార్యాలయ భవన ప్రారంభోత్సవం సందర్భంగా పాములపర్తి గౌడ సంఘం నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేయడంలో గౌడ సంఘ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ కనకయ్య గౌడ్, పాములపర్తి గౌడ్ సంఘం నాయకులు కొంచెముల స్వామి గౌడ్, నాగార్జున గౌడ్, సుధాకర్ గౌడ్, వెంకయ్య గౌడ్, శ్రీనుగౌడ్, బాలస్వామి తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనాపూర్ మండలంలోని బూరుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సిద్దయ్య (60) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రోహిత్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా రూ.5000ల ఆర్థిక సాయం అందజేయమని సూచించారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి గ్రామ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్, ఇండ్ల శ్రీకాంత్, తలారి యాదగిరి, మర్కిలీ వెంకట్, అరికెల బాలరాజ్, లెంక గోపాల్, గుండు యేసు, బాలిశెట్టి సత్యనారాయణ, దాసరి సిద్దయ్య, పాల్గొన్నారు.



విద్యార్థులకు నీటి సమస్యను తీర్చిన ఎంపీపీ

నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు చక్కగా చదివి మంచి ఫలితాలను సాధించి తల్లి తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కోరారు. చేగుంట మండలం రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నీటి కొరత విషయమై ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌కు తెలుపగా ఆయన వెంటనే స్పందించారు. విద్యార్థుల నీటి కొరత సమస్యను పరిష్కరించారు. అనంతరం పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంపీపీ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువతో ఎంపీపీని సన్మానించారు.





రాంపూర్‌లో బిల్డింగ్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

- అనుమానం వ్యక్తం చేస్తున్న కుటింబీకులు



నవతెలంగాణ-కొల్చారం

మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బిల్డింగ్ పై నుంచి పడి శనివారం మృతి చెందారు. గ్రామానికి చెందిన ఎలుక మల్లేశం (38) అనే వ్యక్తి గ్రామంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. అయితే ఎవరు లేని సమయంలో బిల్డింగ్ పై నుంచి పడి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తోపాటు మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిలు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మల్లేశం మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి వారి సహాయంతో విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు

నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేరాలు, చట్టాల గురించి ఎస్సై హరీష్ గౌడ్ అవగాహన కల్పించారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయబడు కేసుల గురించి, ఏ వివాదానికి ఏఏ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేస్తారో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా తొలి ప్రాథమిక నివేదికలో ఏ అంశాలు నమోదు చేయాలో, అత్యవసర సమయంలో ఏ విధంగా స్పందించాలి, అలాగే పోలీసులను ఏ విధంగా సంప్రదించాలో వివరించారు. అన్యాయం జరిగిన ప్రజలు ఎటువంటి భయాందోళనలకు లోను కాకుండా పోలీస్ స్టేషన్‌కు రావాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది చేయు పనులను, స్టేషన్‌లో నమోదు చేయు రికార్డులను చూపిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రవీందర్, రాంబాబు, కానిస్టేబుల్‌లు భాస్కర్, రేణుక, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, రఘుపతి, చక్రధర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద మెడిసిటీ ఆసుపత్రి వారి సహకారంతో స్నేహబంధు లైన్స్ క్లబ్ రామాయంపేట అధ్యక్షులు తమ్మలి రమేష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్మలి రమేష్ మాట్లాడుతూ శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటిచూపు, అస్తమాలాంటి వ్యాధులకు ఉచిత మందులను పంపిణీ చేశారన్నారు. ఎవరికైనా శస్త్ర చికిత్సలు చేయాలనుకుంటే మెడిసిటీ హాస్పిటల్‌కు రావాలని ఉచిత బస్సు ప్రయాణం ఉచిత భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. 239 మందికి మందులు గోళీలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా హైస్కూల్ బాలికలకు 35 మందికి శస్త్ర చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచిత్ర, ఐశ్వర్య, హారతి, వర్షిని, జిక్ర, జీఎన్ఎం హిందు, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, రాజా గౌడ్, పాల్గొన్నారు.



టీపీ టిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మర్కుక్

టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీ టీఎఫ్ మర్కుక్ మండల అధ్యక్షులు కే. విద్యాధర రెడ్డి కోరారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్‌లో టీపీ టిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12 తేదీల్లో మహా సభలు జరుగుతాయన్నారు. మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, వందన, భూజాత, రమేష్, కృష్ణ , సంతోష, రజిని, భ్రమరాంబ, రాణి, తదితరులున్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట

నర్సాపురంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త రాజయ్య మరణంతో బాధలో ఉన్న వారి కుటుంబ సభ్యులను జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ పరామర్శించారు. మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించి మనో ధైర్యం కల్పించారు. రాజయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సూర్యవర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్ గౌడ్, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతే కుమార్, గ్రామ అధ్యక్షులు సాయి మల్లు, నాయకులు బండారు లింగం, కనకరాజు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ ప్రపంచానికి అతిపెద్ద ముప్పు

- ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్‌లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు
- గజ్వేల్ ఏసీపీ ఎం.రమేష్





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సైబర్ నేరాలతో ప్రపంచానికి అతి పెద్ద ముప్పు పొంచి ఉందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్‌లో సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ ఏసిపి మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ డిజిటల్ యుగంలో సైబర్ క్రైమ్స్ హార్డ్వేర్, సాఫ్ట్వేర్, ఇంటర్నెట్ ద్వారా అతివేగంగా వ్యాపిస్తున్నాయన్నారు. వాటిపట్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కరోనా సమయంలో ప్రజలందరూ ఎక్కువగా ఆన్లైన్ షాపింగ్, ఆన్లైన్ విద్యాబోధన, ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హెూం చేయడం జరిగిందన్నారు. ఆన్లైన్ గేమ్స్, లోన్ ఆప్స్ ద్వారా, సైబర్ నేరాలు ఎక్కువగా జరిగాయన్నారు. సైబర్ నేరాల వలలో పడకుండా వ్యక్తివ్యక్తిగత వివరాలను మీ పేరు అడ్రస్ ఫోన్ నెంబర్ బ్యాంక్ అకౌంట్ ఎవరికి ఇవ్వకూడదన్నారు. ఆన్లైన్ అకౌంట్‌లో లాగిన్ అలాగే వదిలి వేయరాదన్నారు. పాస్‌వర్డ్ ఎవరికి ఇవ్వకూడదన్నారు. విద్యార్థులు సైబర్ క్రైమ్‌లో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చక్కటి ఎగ్జిబిట్స్‌ను తయారు చేశారన్నారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీ వింగ్ సిఐ శేఖర్ మాట్లాడుతూ మనకు వచ్చే సమాచారాన్ని ధృవీకరించుకున్న తర్వాతే ఇతరులకు పంపించాలన్నారు. సైబర్ వలలో చిక్కినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ ట్రెజరర్ రాఘవేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి, గజ్వేల్ ప్రైవేట్ స్కూల్ సెక్రెటరీ చంటి, కరస్పాండెంట్ ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్స్ కాటా రాయప్ప, విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్



- సిద్దిపేట డిఐఈఓ సూర్యప్రకాష్

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయని సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్య ప్రకాష్ తెలిపారు. శనివారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలు 15 వరకు మూడు విడతలుగా జరుగుతాయని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో సైన్స్ గ్రూపులకు సంబంధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 2242 మంది, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి మొదటి సంవత్సరంలో 8476 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 7411 మంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు రాయనున్నారన్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం జనరల్ ఒకేషనల్ గ్రూపులకు కలిపి 63 కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఆయా కాలేజీలకు ఇంటర్మీడియట్ బోర్డు ఎంపిక చేసిన విడతల వారిగా కొనసాగుతాయన్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం షిఫ్టులో, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం షిఫ్టులో ఉంటాయన్నారు. ఉదయం షిఫ్ట్ లో 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్‌లో 2 గంటల నుంచి 5 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కనీసం అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఆయా కళాశాలలో పొందాలని డిఐఈఓ సూచించారు.

16న ఇంగ్లీష్ ప్రాక్టికల్స్

మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 16న ఇంగ్లీషు సబ్జెక్టుకు సంబంధించి కొత్తగా ప్రవేశపెట్టిన ప్రాక్టికల్ పరీక్షను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్ష ఉదయం పదిగంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగుతుందన్నారు. ప్రథమ సంవత్సరంలో నైతికత -మానవ విలువలు (ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్) పరీక్ష ఫెయిల్ అయిన విద్యార్థులు ఫిబ్రవరి 17న నిర్వహించనున్న పరీక్షను రాయాల్సి ఉంటుందన్నారు. 19న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్విరాన్మెంట్ (పర్యావరణ విద్య) పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగుతుందన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థుల తల్లి దండ్రులు, ఈ విషయాలను గమనించి విద్యార్థులు పరీక్ష రాసేలా చూడాలని కోరారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా గల హై పవర్ కమిటీని ఇంటర్మీడియట్ బోర్డు నియమించిందని అన్నారు. ఈ కమిటీలో జిల్లా ఎస్పీ/ పోలీస్ కమిషనర్, ఇంటర్మీడియట్ ఆర్ జే డీ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సభ్యులుగా ఉంటారన్నారు. వీరితో పాటు అదనంగా డీఈసీ మెంబర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉంటారన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ఎంపిక చేసిన కేంద్రాల వారీగా డిపార్టుమెంటల్ అధికారులు ఉంటారని అన్నారు. జిల్లాలో ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసే విషయంలో యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడలు దోహదపడతాయి

- డీసీసీబీ, ఎస్‌బీఐ ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీలు
- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రతిరోజు బ్యాంకుల్లో విధులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత వస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని మినీ స్టేడియంలో డీసీసీబీ, ఎస్‌బీఐ ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న మీరు క్రీడాకారులుగా మారారన్నారు. సిద్దిపేట స్టేడియంకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన అతిథులకు క్రీడా పోటీలు ఆడేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. మీరంతా సిద్దిపేట అభివృద్ధితో పాటు కోమటి చెరువును చూసి వెళ్లాలని సూచించారు. మీరు వచ్చినప్పటికీ కొంత కొరత కనబడుతుందని, ఆ కొరత మహిళా ఉద్యోగులను కూడా క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని చెప్పారు. వీలు దొరికినప్పుడల్లా ఉద్యోగులు క్రీడలు ఆడాలని దీంతో శారీరక, మానసిక ప్రశాంతత పొందుతారని చెప్పారు. అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్తూ, పోటీలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్, నాయకులు పాల సాయిరాం, మేర సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

మతతత్వ భావాలను బోధిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం పుర్మ రాకేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో తమ పిల్లలకు మతతత్వ భావజాలాన్ని ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. దీంతో వివరాలు తెలుసుకునేందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలకు వెళ్లగా దీనికి సమాధానంగా ఉపాధ్యాయులు దానిని సమర్థించుకోవడంతోపాటు ఎస్ఎఫ్ఐ నాయకులతో దురుసుగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మతతత్వ భావాలను బోధిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల, మతతత్వ భావాలు కలిగిన ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో దర్శనం రమేష్, మహేష్, విష్ణు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ సంస్థ ఇచ్చే శిక్షణ తరగతులను రద్దు చేయాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉపాధ్యాయులకు రెండు విడుతలుగా బహుళ జాతి సంస్థ అయిన అమెజాన్ శిక్షణ ఇవ్వడాన్ని టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం అమెజాన్ సంస్థ శిక్షణ ఇవ్వడాన్ని రద్దు చేయాలని కోరుతూ డీఈఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఉపాధ్యాయ శిక్షణ, పరిశోధన వంటి కార్యక్రమాలు ప్రభుత్వ అనుమతి లేనిదే అమలు చేయరాదనీ, దీనికి విరుద్ధంగా శిక్షణ ఇవ్వడం సరికాదన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సిద్దిపేట పట్టణంలో ప్రతి ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు ఉపాధ్యాయులకు రెండు విడుతలుగా బహుళ జాతి సంస్థ అయిన అమెజాన్ శిక్షణ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపైన బహుళ జాతి కార్పొరేట్ సంస్థ ఎలాంటి శిక్షణ పొందని వ్యక్తులచేత శిక్షణ తరగతులను నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యా అధికారులు లేదా ప్రొఫెసర్లు మాత్రమే నిర్వహించాల్సిన శిక్షణ తరగతులను వ్యాపార సంస్థలకు అప్పజెప్పడాన్ని మానుకోవాలన్నారు. వెంటనే ఈ శిక్షణ తరగతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జి. తిరుపతిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు జానకి రాములు, పద్మయ్య ,విష్ణువర్ధన్ జిల్లా నాయకులు ఈ సత్యనారాయణ, నరసింహారెడ్డి, మహమూద్, మల్లేశం, శివాజీ, నరేందర్, విద్యాసాగర్, జనార్దన్ రెడ్డి, రాములు, మహేందర్, సుధాకర్ రెడ్డి, రామచంద్రం పాల్గొన్నారు.

విద్యార్థికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని సుష్మ దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. ఈ సందర్భంగా శనివారం గైడ్ ఉపాధ్యాయులు బ్రహ్మయ్యను, విద్యార్థి సుష్మకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను పిఆర్టీయూ మర్కుక్ మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింలు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి, సీనియర్ ఉపాధ్యాయులు రమణరావు, కేశవ రెడ్డి, రమేష్, శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పంచతంత్ర పాఠశాలలో ఉచిత దంత వైద్య పరీక్షలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం తెలంగాణ డెంటల్ హాస్పిటల్ వారిచే డాక్టర్ ప్రణీత్ యాదవ్ విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంతరక్షణ కోసం విద్యార్థులకు డాక్టర్ పలు సూచనలు చేశారు. సుమారు 160 మంది విద్యార్థులు పరీక్షలు చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ బాలకిషన్ తెలిపారు. అనంతరం డాక్టర్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు కర్ణాటక రాష్ట్రంలో జరిగే అండర్-19 జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న తెలంగాణ బాలికల జట్టుకు క్రీడాదుస్తులను అందించారు. శనివారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఎస్.కె. హైదర్ పటేల్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.విజయరేఖ, సెక్రటరీ ఎన్.గోవర్ధన్ రెడ్డి, సెక్రటరీ సమ్మయ్య, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

మాధవరెడ్డి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-మిరుదొడ్డి

సొంత ఊరికి కొంత చేయూతను అందించి ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే విధంగా కృషి చేస్తున్నాడు అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మాధవరెడ్డి. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్న మాధవరెడ్డి పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్, షూస్, పాఠ్యపుస్తకాలతో పాటు ఆడుకోవడానికి కావలసిన సామాగ్రిని అందించారు. పాఠశాలలో నిఘా నేత్రాలను అమర్చి విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్న మాధవ రెడ్డికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామస్తులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, దిలీప్ రెడ్డి, కో ఆప్షన్స్. సభ్యులు హైమద్, లింగం పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరిగుడిసె దగ్ధం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని బాదుగుల చెరువు సమీపంలో వేల్పుల చంద్రయ్యకు చెందిన పూరిగుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైంది. శనివారం రైతు వేల్పుల చంద్రయ్య, గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వేల్పుల చంద్రయ్య తన వ్యవసాయబావి వద్ద నిర్మించుకున్న పూరి గుడిసెలో అతడు లేని సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాము అంటుకొని మంటలు వ్యాపించాయి. దీంతో అటుగా వెళ్తున్న గ్రామస్థులు గమనించి పూరి గుడిసె పరిసరాలలో ఉన్న సుమారు 30 మేకలను అక్కడి నుంచి విడిపించారు. అనంతరం మంటలు చెలరేగడంతో గుడిసెలో ఉన్న సిలిండర్ పేలి గుడిసె పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు చంద్రయ్య తెలిపారు. గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్‌తో మంటలను గ్రామస్థులు అదుపు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రెండున్నర లక్షల రూపాయల నష్టం జరిగినట్లు తెలిపాడు. సంఘటన స్థలానికి పోలీసులు, తహశీల్దార్ సురేఖలు చేరుకొని పంచనామా నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

మొగి పురుగు పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

వరి పంటలో మొగి పురుగు పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. శనివారం ఘనపూర్ గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వరి పొలాల ములలో మొగి పురుగు ఉధృతిని పరిశీలించినట్లు తెలిపారు. మొగి పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మందుల వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గొట్టం యాదగిరి, పుల్ల గూర్ల యెల్ల రెడ్డి, అక్కం బాలయ్య వ్యవసాయ, విస్తరణ అధికారి దేవేందర్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ నందు 2024-25 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో గల 100 సీట్లకు, 7వతరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల అయిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.రవీందర్ గౌడ్ తెలిపారు. ఆన్లైన్ ద్వారా ఫిబ్రవరి 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10గం.ల నుంచి 12గం.ల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2గం.ల నుంచి సాయంత్రం 4గం.ల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతులలో గల ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు ఫీజు జనరల్ విద్యార్థులకు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రూ.125లు ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్స్ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 9000872723 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

- పార్టీ ఇన్సూరెన్స్ ప్రమాద భీమా చెక్కు పంపిణీ
- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి అండగా ఉండి కాపాడుకుంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కార్యకర్తల కుటుంబానికి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోతే పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసిన రూ 2 లక్షల ప్రమాద బీమా పార్టీ పక్షాన ఇస్తుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 53 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.1.6 కోట్ల విలువ చేసే చెక్కులను అందజేశామన్నారు. కొత్తగా ఇద్దరి కార్యకర్తలకు ప్రమాద బీమా మంజూరైందన్నారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన అంబటి గణేశ్ రోడ్డు ప్రమాదంలో మరణించినందున అతని భార్య అంబటి రవళికి, సిద్దిపేట పట్టణం 17వ వార్డుకు చెందిన మిరుదొడ్డి వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో మరణించినందున అతని భార్య మిరుదొడ్డి లలితకు రూ 2 లక్షల చొప్పున పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా సహాయం అందించారు.

సమ్మక్క సారలమ్మ దేవాలయానికి విరాళం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన మేడారం సమ్మక్క, సారలమ్మను బీఆర్ఎస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి రూ.101116లను ఆలయ ఈవోకు అందజేమన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, మధు, దేవేందర్ రెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికైన సిద్దిపేట విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన 37వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో సిద్దిపేట తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి 8 పతకాలు సాధించారని జిల్లా తైక్వాండో కార్యదర్శి మాస్టర్ రాసకొండ శ్రీనివాస్ తెలిపారు. శనివారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ అండర్ 12 విభాగంలో ఎం ఆరాధ్య గోల్డ్ మెడల్, జి వేదాక్షరి, ఎం సాత్విక్, రెడ్డి సిల్వర్ మెడల్స్, టి.హంసిని, సిహెచ్. మధు, ఎస్. సహస్ర, జె. ప్రణవి, ప్రహలాదిక బ్రాంజ్ మెడల్స్ సాధించారని తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించిన ఎం ఆరాధ్య ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు చత్తీస్ ఘడ్ రాయపూర్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విద్యార్థులను అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణ శర్మ, జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం, సూడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రాజానర్సు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పద్మశాలీలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళ్లకుంట కాలనీలో శనివారం పద్మశాలి సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు, సామాజిక భవనాలకు మన సిద్దిపేట ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పోపా భవనాన్ని కోటి రూపాయలతో అభివృద్ధి చేసుకున్నామని, సిద్దిపేట మినీ పద్మశాలి భవన్ నిర్మాణానికి గతంలో రూ.50 లక్షలు మంజూరు చేశానన్నారు. రెండు స్లాపులు పడ్డాయి, మళ్లీ రూ.50 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. పర్యావరణ హితమైన స్టీల్ సామగ్రి ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పద్మశాలీలు ఉత్పత్తి చేసిన వస్త్రాలను విక్రయించుకోవడానికి మోటార్ సైకిళ్లను అందజేశానన్నారు. వారికి మరింత సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, పద్మశాలి నేతలు కాముని రాజేశం, బూర మల్లేశం, ముదిగొండ శ్రీనివాస్, జోగు బిక్షపతి, గోనె కృష్ణారి, స్వర్గం రమేష్, చిప్ప ప్రభాకర్, సామల విఠల, చేర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 28 జనవరి 2024 | www.navatelangana.com

11 మంది దళితులకు బర్రెల పంపిణీ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన 11 మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి సబ్సిడీపై వచ్చిన బర్రెలను సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరీ ద్వారా రూ.1,40,000 సబ్సిడీతో 11 మందికి బర్రెలను అందించినందుకు మాజీ సీఎం కేసీఆర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా ఎడిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దళితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు గౌరవం దక్కలేదు

నవతెలంగాణ-గజ్వేల్



గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ఉద్యమకారులకు ఎలాంటి గౌరవం దక్కలేదని గజ్వేల్ మండల కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలితంపై వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఒకే కుటుంబం కు గౌరవం దక్కిందని, మిగతా ఉద్యమకారులను అణచివేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలను ఏకం చేసిన ప్రొఫెసర్ కోదండ రామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ఎంతోమందికి గౌరవం ఇచ్చినట్లు అయిందన్నారు. పత్రిక పరంగా మీరు అమీర్ అలీ ఖాన్‌కు కేటాయించడం శుభదినం అన్నారు. ఇరువురికి గవర్నర్ కోట కింద ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం, గ్రామీణ ప్రాంతం రైతాంగం పాల్గొనాలని సీఐటీ యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లో ఉన్న రానే బ్రేక్ లైనింగ్ పరిశ్రమ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేయడం జరిగిందని యజమాన్యాలకు ఉపయోగపడే విధంగా నాలుగు కార్మిక కోడ్‌లు చట్టాలుగా రూపొందించడం జరిగిందన్నారు. సమ్మెను కోల్పోవడంతో పాటు, దీంతో 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందన్నారు. సంక్షేమ పథకాలను యజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలిపెట్టడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల్లో యూనియన్ లేకుండా చేయడం కోసం కోడ్‌లో మార్పు చేసిందన్నారు పెరుగుతున్న ధరలతో కార్మికుల కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల



ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు. సుమారు 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం హెల్త్ వర్కర్స్ ఎటువంటి హక్కులు లేకుండా పనిచేస్తున్నారన్నారు. కనీస వేతనాలు గుర్తింపు కార్డులు పిఎఫ్ ఆరోగ్య బీమా గ్రాడ్యుటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు లేవన్నారు. పెరుగుతున్న ధరలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కనీస పెన్షన్ రూ.10 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతన్నలకు స్వామినాథ సిఫారసులు అమలు చేయాలని ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.600ల వేతనం ఇచ్చి, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ సీ ఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, యూనియన్ నాయకులు బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, మల్లయ్య, రంగారెడ్డి, వెంకట్రావు, రాజగోపాల్, రవికుమార్, స్వామి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

- అక్రమంగా కిరాణా దుకాణంలో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ
- స్వాధీనం చేసుకున్న సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పేదలకు ఉచితంగా అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది రేషన్ దుకాణదారులు కొనుగోలు చేస్తున్నారని సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ రమేష్, నరేష్‌లు తెలిపారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన పుద్దుటూరి నరేందర్ తన కిరాణా షాపులో అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యం దాచి పెట్టారని నమ్మదగిన సమాచారం వచ్చిందన్నారు. వెంటనే సిబ్బందితో కలసి వెళ్లి రైడ్ చేసి 12 క్వింటాళ్ల పిడిఎస్ రైస్‌ను పట్టుకొని గజ్వేల్ పోలీసులకు అప్పగించామన్నారు. వారు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారని



తెలిపారు. అంతేకాకుండా మరో వ్యక్తి అమర నరేందర్ గజ్వేల్ పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేశాడని గుర్తించామన్నారు. ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా,



చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు, పట్టణాలలో చట్ట వ్యతిరేకమైన



కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, టాస్క్‌ఫోర్స్ అధికారుల (8712667447, 8712667446)లకు, డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

డీఈఓను విధుల నుంచి తప్పించాలి

- విద్యార్థి సంఘాల ఫిర్యాదులపై పట్టింపేది..!
- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిద్దిపేట డీఈఓను విధుల నుంచి తప్పించాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్ చేశాయి. గతవారం రోజుల క్రితం మతపరమైన కార్యక్రమాలకు విద్యార్థులను తీసుకెళ్లి, విద్యార్థులతో భజనలు, కోలాటం చేపించిన మర్పడ్గ, వెల్కటూర్ హెచ్.ఎంలపై చర్యలు తీసుకోకుండా వారం రోజుల నుంచి అలసత్వం వహిస్తున్న సిద్దిపేట డిఈవో శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం పట్టణములో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ పాఠశాల సమయంలో విద్యార్థులను మతపరమైన కార్యక్రమాలకు విద్యార్థులను తీసుకెళ్లారని, ఉపాధ్యాయులు కూడా విధుల్లో ఉండగానే ఆ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆధారాలతో సిద్దిపేట డిఈవో శ్రీనివాస్



రెడ్డికి ఫిర్యాదు చేసినా, కనీస చర్యలు తీసుకోలేదన్నారు. కనీసం ఆ పాఠశాలలను సందర్శించలేదని మండిపడ్డారు. చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిద్దిపేట డిఈవో శ్రీనివాస్ రెడ్డిని విధుల నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపి మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మరింత అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతాం

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

మరో ఏడాది పదవీకాలంలో మరింత అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. జనవరి 26తో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గానికి నాలుగు సంవత్సరాల పదవీ కాలం పూర్తి కావడంతో 'నవతెలంగాణ'తో ఆయన ఇంటిలో ముచ్చటించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు, మున్సిపల్ పాలకవర్గం కృషితో అభివృద్ధి చేపట్టామని ఆయన అన్నారు. పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో ప్రజల సహకారం మరువలేనన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలో అండర్ డ్రైనేజీ చివరి దశకు వచ్చిందని మరికొంత భాగం ఉన్నప్పటికీ కొత్త ప్రభుత్వం పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటికి అండర్ డ్రైనేజీ కలెక్షన్, డంపు యార్డు, స్టోరేజీ సెంటర్ పూర్తి చేశామని తెలిపారు. వీధి దీపాలు, హరితహారం తదితర వాటిని ప్రజలకు అందించామన్నారు. ప్రజలకు మున్సిపల్ పాలకవర్గం అందుబాటులో ఉండి సేవలందిస్తుందన్నారు. పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నామ,ఇ ఇందులో భాగంగానే రాజీవ్ పార్కు పునరుద్ధరణ చేశామన్నారు. సర్కిల్ పనులు ఏడాదిలో అన్నిటిని పూర్తి చేస్తామన్నారు. సీసీ రోడ్లు కొంత భాగం పూర్తయినప్పటికీ మరి



కొంత భాగాన్ని పూర్తిచేసేందుకు కొత్త ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గజ్వేల్ నుంచి గెలుపొందడంతో నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పట్టణంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు తడి పొడి, చెత్త సేకరణ తదితర కార్యక్రమాల్లో ఉత్తమ అవార్డును సాధించిందని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డుల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పేదలకు మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ పాలకవర్గం ముందుంటుందన్నారు. నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధికి ప్రజలు ఎంతో సహకరించినట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వంలో కూడా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి జరగలేదని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన కోరారు.

కారు చీకట్లో మల్లన్న సాగర్ నిర్వాసితులు

నవతెలంగాణ-గజ్వేల్

ఆరు నెలలుగా విద్యుత్ బిల్లులు చెల్లించలేదని మల్లన్న సాగర్ నిర్వాసితులు తాత్కాలికంగా నివాసం ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్తును నిలిపివేశారు. శనివారం సాయంత్రం మల్లన్న సాగర్ నిర్వాసితులు కారు చీకట్లో బతుకు వెళ్లదీశారు. గజ్వేల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మధ్యాహ్నం నుంచి కరెంటు సరఫరా నిలిపివేశారు. కరెంటు లేకపోవడంతో నిర్వాసితులు ఇబ్బందులకు గురయ్యారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇల్లు నిర్మించే వరకు తాత్కాలికంగా నివాసాలు కేటాయించిన గత ప్రభుత్వం విద్యుత్ శాఖకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేకపోయింది. దీంతో సరఫరా నిలిపివేశారు. సంబంధిత శాఖ అధికారులు బిల్లులు చెల్లిస్తేనే తిరిగి విద్యుత్ సరఫరా చేస్తామని ఆ శాఖ అధికారులు నిర్వాసితులకు సమాచారమిచ్చారు. మధ్యాహ్నం నుంచి విద్యుత్తు లేకపోవడంతో కాలనీలో కారు చీకట్లు కమ్ముకున్నాయి. రాకపోకలకు ఇబ్బంది నెలకొన్నది. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బిల్లులు చెల్లించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.





రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఉత్సవ కమిటీ

నవతెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లన్న జాతర సందర్భంగా పార్కింగ్ ప్రదేశాల నుంచి ప్రధాన ఆలయం వరకు ఎలక్ట్రిక్ ఆటోలు ఏర్పాటు, దాతల సహకారంతో 120 వసతి గదుల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు సమకూరుస్తామని, భక్తుల సౌకర్యార్థం అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అల్లం శ్రీనివాస్ ముస్త్యాల దామోదర్, తాళ్లపల్లి రమేష్,



లింగంపల్లి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహదేవుని శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పొన్నం ప్రభాకర్‌పై మాజీ ఎమ్మెల్యే మాట్లాడడం సిగ్గుచేటు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రాజకీయ అనుభవం లేదని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య విమర్శించారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో ఉన్నారన్నారు. గ్రామాలలో సర్పంచులు పూర్తి చేసిన గ్రామపంచాయతీల ప్రారంభోత్సవానికి మంత్రి రావడంలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల బిల్లులు చెల్లింపులో నిర్లక్ష్యం చేయలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సొంతంగా కార్యకర్త



నుంచి ఎదిగిన నాయకుడన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌లా తండ్రి పేరు పెదనాన్న పేరు చెప్పుకొని రాజకీయాలకు వచ్చినట్లు కాదన్నారు. ప్రజలు దొరల పరిపాలన వద్దని, కాళ్ల మొక్కించుకునే పరిపాలన మాకు వద్దని మిమ్మల్ని, మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గ్రామాల పరిపుష్టి లక్ష్యంగా సీఎం రేవంత్ చర్యలు
- బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు
- ప్రజా పాలనలో కోటి 5 లక్షల దరఖాస్తులు
- రవాణ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-మర్కుక్

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు . శనివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తిలో సర్పంచ్ తిర్మల్ రెడ్డితో కలిసి పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12 వేల గ్రామ పంచాయతీలు ఉండగా, వాటి పరిపుష్టికి, అభివృద్ధికి సీఎం రేవంత్ సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ సహకారం లేకున్నా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచుల పదవీకాలం పొడిగింపు కష్టమని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలన ద్వారా కోటి ఐదు లక్షల దరఖాస్తులు రాగా , వాటి పరిష్కారానికి దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తుండగా, వంద రోజుల్లోనే ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందన్నారు. అవసరమైనన్ని బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఉంటుందని చెప్పారు . అలాగే పాములపర్తి గ్రామ అభివృద్ధికి రూ 35 లక్షలు మంజూరు చేసినట్లు, త్వరలోనే పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు సర్దార్ పాపన్న విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, డిసిసి





అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, ఆర్డీవో బన్సీలాల్, డీఆర్డీవో కౌసల్యాదేవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంక్షా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని వైష్ణవి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఏడవ తరగతి విద్యార్థిని వైష్ణవి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జిఎస్ యోగా రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పి.వైష్ణవి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐలయ్య తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వైష్ణవిని శనివారం పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ కోతి దాసు, పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 6 వరకు జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో



పాల్గొననున్నట్లు ఐలయ్య తెలిపారు.